# వెలుతురు

తెలుగు దిన పత్రిక





# కాంగ్రెస్ మాటలు మాయాజాలం.. బీసీలకు న్యాయం ఎక్కడ?



మన్నారం నాగరాజు

**తెలంగాణ ఏర్పాటైనప్పటికీ బీసీలపై జరుగుతున్న రాజకీయ మోసం ఆగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి ప్రారంభమైన ఈ అన్యాయం, కొత్త రాష్ట్రంలోనూ కొనసాగుతూనే ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో పార్టీలు బీసీలను మభ్యపెట్టి, హామీల వెల్లువ జల్లినా, అధికారంలోకి వచ్చాక వాళ్ల ఆకాంక్షలను మరిచిపోతున్న తీరు మారడం లేదు.**

బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల అంశం చట్టబద్ధంగా పరిష్కరించాలంటే, ఆ విషయాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిందే. అప్పుడే కోర్టుల జోక్యం లేకుండా బీసీలకు గ్యారంటీగా న్యాయం జరుగుతుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దిశగా ఒక్క అడుగూ వేయలేదు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాల్సింది పోయి, తాత్కాలిక ఆర్డినెన్సులతో మాయ చేస్తోంది. ఇది కాంగ్రెస్ పార్టీ నిస్సహాయతను కాదు – తాము చేయదలచుకోకపోవడాన్ని సూచిస్తుంది. ఒకవైపు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరోవైపు అమలులో శూన్యంగా ఉన్నారు. అసెంబ్లీలో "మేము ఢిల్లీకి వెళ్లి ఒత్తిడి తెస్తాం, కేంద్రాన్ని ఒప్పిస్తాం" అన్న మాటలు ఎక్కడివి? ఇప్పటివరకు ఒక్క కేంద్ర మంత్రిని అయినా కలిసారా? కేంద్రంలోని బీజేపీపై ఎటువంటి ఒత్తిడైనా తెచ్చారా?రాష్ట్రంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న వైఖరి మరీ ఆందోళనకరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రాధాన్యతలు, రాహుల్ గాంధీని మెప్పించడానికే కట్టుబడి ఉన్నట్టు కనిపిస్తున్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ద్రోహంగా మారిన రేవంత్ రెడ్డి పాలనలో బీసీల ఆశలు నెరవేరడం లేదు.

## ఇక అసలు విషయానికి వద్దాం:

కులగణన లేకుంటే వెనుకబడిన తరగ తుల సామాజిక పరిస్థితులు, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు లభిస్తున్నా యా....! లేదా...? అనేది ఎలా తెలుస్తోంది? ఈసారి స్థానిక సంస్థలలో మీకు ఓటు కావాలంటే.. బీసీ కులాల వారీగా లెక్కలు తేలాల్సిందేనని సబ్బండ బీసీ కులాలు సంఘటితమౌతున్నాయి. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా బీసీ ప్రజలను కులాల వారి గా లెక్కించడానికి ఎందుకో మన పాలకవర్గాలు వెనకడుగు వేస్తున్నాయి. ఒక ప్రక్కన ఓటు బ్యాంకు చీలుతుంది. అగ్రవర్ణాలకు, పెట్టుబడుదారులకు రాజ్యాధికారం పోతుందని భయంతో బీసీల కులలా లెక్కలు తీయడానికి వెనుకంజ వేస్తున్నాయి అనేది నగ్నసత్యం.. ఇక ఈ దేశంలో పులులు, ఏనుగులు, జింకలు, పందులు, కుక్కలు, పిల్లులు, గొర్రెలు, లెక్కలు ఉంటాయి గాని బీసీ కులాల వారీగా లెక్కలు మాత్రం ఉండవు. ఎన్నో కమిషన్లు వేసిన బీసీలు లెక్కలు తీయకపోవడం ఇదిబాధాకరం. వెనుకబడిన తరగతుల వారు ఎలా జీవిస్తున్నారు. వారి సామాజిక స్థితి ఎట్లుంది. ఆ వర్గాల ఆర్థిక నేపథ్యం ఎలా ఉంది. విద్యారంగంలో జనాభా: దామాషా ప్రకారం అవకాశాలు లభిస్తున్నాయ... లేదా అనే విషయాన్ని కులం ద్వారానే బయట పడతాయి అన్ని ప్రభుత్వాలు ఎందుకు తెలియదు. ఇంత ప్రాముఖ్యం కలిగిన ఈ అంశాన్ని గతంలో ఉన్న కాంగ్రెస్, ఇప్పుడు అధికా రంలో ఉన్న బిజెపి ఎందుకు పట్టించుకోవడం లేదు. ఇక కులగణంకాలు లేకుండా ప్రస్తుత నిర్ణయాలు తీసుకోలేము. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు కావచ్చు రిజర్వేషన్ శాతం విడుదల కావచ్చు అది ఏ కులమైనా కుల గణాంకాలు ఉంటే సంబంధిత కులాల దాని పరిస్థితులను బట్టి పేదవానికి రిజర్వేషన్ ను అందే విధంగా ప్రభుత్వాలు చూడాలి. కానీ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం. భారతదేశంలోని కులాల మధ్య సామాజిక విద్య, ఆర్థిక అంతరాలు, అంటరానితన లను గమనించిన ఆ నాటి బ్రిటిష్ ప్రభుత్వం సమాజాభివృద్ధి కోసం కులగణన అవసరమని భావించి, 1872 నుంచి జనాభా లెక్కల తో పాటు కుల గణన ను కూడా చేపట్టింది. చివరి లెక్కలు 1931 లో తీశారు. కులాల వారి సమాచారంతో అందరికీ విద్యాహక్కు చట్టాన్ని, ఇతర సంక్షేమ కార్యక్రమాలను రిజర్వేషన్లను అమలు జరిపారు. ప్రత్యేకంగా విద్య కోసం 1881 లో హంటర్ కమిషనన్ను నియమించారు. శూద్రులకు రిజర్వేషన్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు గానే వాటివల్ల ఇప్పటి శుద్ధ అగ్ర కులాలు మాత్రమే లబ్ధి పొందాయి. వీటన్నిటిని మను వాది అయిన గాంధీ వ్యతిరేకిం చేవారు. మానవతా వాదులు సాహు మహారాజ్. మహాత్మ పూలే. నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు స్వాతంత్ర్య సంగ్రామం అన్యాయానికి గురైన వారు వెనుకబడిన కులాలు వారు మాత్రమే. ఎందుకంటే, భారత రాజ్యాంగం 1950లో అమల్లోకి వచ్చింది. స్వాతం త్రం తరువాత ఆరు సార్లు తీసిన జనాభా గణనలో కులాల వారి లెక్కల తీయలేదు. కానీ ఈ సారి జరగబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలనే డిమాండ్ బలంగా ముందుకు వస్తున్నది. అన్ని పార్టీలు బీసీ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ దేశంలో కులాలు ఉన్నాయి, కులమే అన్నింటినీ శాసిస్తుంది.

రాజ్యాంగంలో కులాల పేరు మీద ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, అభివృద్ధి పథకాలు పెట్టాలని నిర్దేశించింది. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాల పేరు మీద జనాభా గణన మొదటి నుంచి తీస్తున్నారు. అలాగే లింగ విభజన పేరు మీద మహిళ పురుషుల జనాభా గణన ఉంది. కానీ బీసీ కులాల జనాభా వివరాలు కావాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్న హైకోర్టు సుప్రీంకోర్టు లు ఆదేశిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల కాలం పెట్టడానికి ముందుకు రావడం లేదు. ఏమిటి అభ్యంతరం? ఎందుకు పెట్టడం లేదో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం 2021 లో భారతదేశ జనగణన చేపట్టడానికి వివరాలకోసం 32. కాలమ్స్ తో కూడిన నమూనా పత్రం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ ద్వారా జారీ చేసిన నమూనా పత్రం లో ఎస్సీ ఎస్టీల వివరాలు కాలం అలాగే హిందూ, ముస్లిం, క్రిస్టియన్ తదితర మతాల వివరాలు, ఇతర వివరాలకు సంబంధించిన కాలమ్స్ నమూనా పత్రాన్ని జారీ చేశారు. కానీ ఈ జనాభా లెక్కల పట్టిక లో బీసీ కులాల వివరాలకు సంబంధించిన కాలం పట్టలేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి విద్యా ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధికి అనేక స్కీమ్ లో అమలు జరుగుతున్నాయి. బడ్జెట్ కేటాయిస్తున్నాయి. అలాగే రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరణ చేస్తున్నారు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కేటాయింపు పంచాయతీ రాజ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీసీల జనాభా లెక్కలు అవసరం పడుతున్నాయి, మనదేశంలో బీసీ జనాభాలు లెక్క లు లేకపోవడం వల్ల రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయి. జనాభా లెక్కలు లేనందున సుప్రీంకోర్టు. హైకోర్టులో రిజర్వేషన్ శాతాన్ని నిర్ణయించడానికి కేసులను కొట్టి వేస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జడ్పిటిసి లను బీసీలకు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది. ఎంతెంత శాతం కేటాయించాల్సిన విషయంలో లెక్కలు లేక చట్టపరమైన కోర్టు కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే బడ్జెట్ కేటాయింపుల విషయంలో కూడా బీసీలకు జనాభాలు లెక్కలు లేనందున అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.




గ్రామీణ అభివృద్ధి పథకాలకు, ఇళ్ల పథకాలకు స్వయం ఉపాధి పథకాలకు బడ్జెట్ కేటాయింపులు సందర్భంగా కూడా బీసీ జనాభా లెక్కల లేక అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. గ్రామీణ అభివృద్ధి పథకాలకు ఇళ్ల పథకాలకు స్వయం ఉపాధి పథకాలకు బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో ప్రభుత్వాలే ఇబ్బందులు పడుతున్నాయి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లలో గ్రూపులుగా వర్గీకరించడానికి జస్టిస్ రోహిణి చైర్మన్గా కమిటీ చేసింది. కులాల వారిగా జనాభా లెక్కలు లేకపోవడంతో ఈ కమిటీ వర్గీకరణ చేసి ఏ గ్రూపు కి ఎంత శాతం నిర్ణయించారు తెలియక తికమక పడుతు ఇబ్బందులు ఎదుర్కొంటుంది. 1931లో అంటే 90 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం కులాల వారిగా జనాభా లెక్కలు సేకరించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు తీయడానికి ఊగిసలాడుతున్నది. బిసి సంఘాలు అనేక వీధి పోరాటాలు, న్యాయ పోరాటాలు చేసిన తర్వాత స్పందించి 2010లో కులాల వారి లెక్కలు తీయడానికి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అయితే అప్పటికే జనాభాలెక్కలు ప్రక్రియ ప్రారంభమైంది. దీనితో ప్రత్యేకంగా బీసీ జనాభా లెక్కలు తీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ వేల కోట్లు కేటాయించి తీశారు. బీసీ కులాల గణన పేరిట సాగిన ఈ లెక్కల సేకరణ బాధ్యతను బిజెపి కేంద్ర ప్రభుత్వం మొక్కుబడిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పింది.దీంతో ఆయా రాష్ట్రాలు ఈ లెక్కలను నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా, మరికొందరు అంగన్వాడీ టీచర్ ద్వారా, మరికొందరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ద్వారా, అట్లాగే ఇంకొ న్నిదిని ప్రభుత్వం ఎలాంటి బాధ్యత, జవాబుదారీ లేని వ్యక్తుల ద్వారా సమా చార సేకరణ జరిపారు. మొక్కుబడి సేకరించిన ఈ గణనలో వేల తప్పులు దొర్లాయి. ఈ లెక్కలతో సమగ్ర పట్టిక తయారు చేయడానికి మాజీ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ తో ఒక కమిటీ వేశారు. కానీ ఆ తర్వాత వాటి వివరాలుజనాభా సంఖ్య ఇంతవరకు ప్రకటించలేదు. ఇది శాస్త్రీయంగా లేదు. కోర్టులో నిలబడదు, అమలులో ఉపయోగపడదు. గతంలో 2010లో అప్పుడు కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కులాల వారి బీసీ జనాభా లెక్కలు చేయాలని పార్లమెంట్లో బీజేపీ డిమాండ్ చేసింది.

బీజేపీ కోరిన అందుకే అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కులాల వారి లెక్కలు తీయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బీజేపీ మూడవసారి అధికారంలో ఉంది. కావున కులాల వారి లెక్కలు తీయవలసిన బాధ్యత అవసరం. అవశ్యకత ఉంది. సమయం మించిపోలేదు పైగా దీనికి ప్రత్యేక బడ్జెట్ అవసరం లేదు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా జనాభా లెక్కలు వస్తాయి. 01/08/2018 నాడు అప్పటి హోంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ జరిపిన హోంశాఖ ఉన్నత స్థాయి సమావేశంలో జనాభా గణనలో బిసి కులాల వారు లెక్కలు చేయాలని నిర్ణయం కూడా తీసుకున్నారు. రెండవసారి అధికారంలోకి రాగానే ఎందుకు మార్పు వచ్చింది? జనాభా లెక్కలు తీస్తే అణచివేతకు గురైన కులాల వారు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిస్తే వారు తిరగబడి అన్ని రంగాలలో ముఖ్యంగా బడ్జెట్లో, అధికారంలో తమ వాటా తమకు ఇవ్వాలని అడుగుతా రేమో అని పాలక వర్గాలు భయపడుతున్నట్లు కనిపిస్తుంది. అంతే కాదు వేల సంవత్సరాల తమ అగ్ర కులాలకు సేవలు చేస్తున్న వూడ్చే పని, స్కావెంజర్ పని, వంట చేసే పని, బట్టలు ఉతికే వారు. హెయిర్ కటింగ్ చేసే వారు, ఇంటి పని పొలం పనులు చేసే వారు దొరకరని భయపడి జనాభా లెక్కలు తీయడం లేదా!! అలాగే రోజుల తరబడి తమ కాళ్ళపై కష్టపడుతున్న ఈ పేద కులాల వారికి అధికారంలో వాటా ఇస్తే వీరు కలెక్టర్, ఆఫీసర్, ఎమ్మెల్యే, మంత్రులు అయితే తమ పక్కన కూర్చుంటారని భయమా!! అలాగే జనాభా లెక్కలు తేలితే విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లు పెంచాలని అలాగే స్థానిక సంస్థలు రిజర్వేష న్లు పెట్టాలని డిమాండ్ బలంగా ముందుకు వస్తుందని భయమా!! భయపడా ల్సిన అవసరం లేదు. కులపరమైన సమాచారాన్ని సేకరించినట్లు అయితే దేశం లో ఆయా కులాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఉందని చెబుతూ ఇన్నేళ్లు కుల జనగణన చేయలేదా? మతపరమైన వివరాలు, భాషాపరమైన వివరాలు ఈ గణాంకంలో సేకరిస్తున్నారు. సమాచారం సేకరిస్తే జరుగు తా యని చెప్పడం హాస్యాస్పదం. ఇది కేవలం ఊహాజనితమైనది. రాజ్యాం గంలోని 15 (4) (5) మరియు 16(4) (5) ప్రకారం బిసి కులాలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెట్టాలనే స్పష్టంగా ఉంది. జనాభా లెక్కలు లేకుండా రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన పెడతారు? రాజ్యాంగంలోని 243 డి(6) 243 టీ (6) ప్రకారం స్థానిక సంస్థతో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని ఉంది. జనాభా లెక్క లేకుండా రిజర్వేషన్ల శాతం ఎలా నిర్ణయిస్తారు. రాజ్యాం గంలోని 339 ప్రకారం జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఏ సిఫార్సు చేయాలన్నా జనాభా లెక్కలు కావాలి. రాజ్యాంగం కల్పించిన సదుపాయాలు రక్షణలు రిజర్వేషన్ల కోసం జనాభా లెక్కలు అవసరం.

రాజ్యాంగంలో బీసీ కులాల రక్షణకు, అభివృద్ధి కి సంబంధించిన అనేక నిబంధనలు, ఆర్టికల్స్ ఉన్నాయి. వాటిని అమలు చేయాలంటే బిసి కులాల లెక్కలు కావాలి. కోర్టు తీర్పుల ప్రకారం లెక్క తీయాలి, రిజర్వేషన్లు ప్రవేశపెట్టినప్పుడు లేదా రిజర్వేషన్లు పెంచిన ప్రతి సందర్భంలో హైకోర్టు, సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని జనాభా లెక్కలు లేకుండా ప్రతిపా దికన రిజర్వేషన్లు పెడతానని ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. మండల్ కమిషన్ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు బిసి రిజర్వేషన్లు పెట్టినప్పుడు జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికను రిజర్వేషన్ల శాతం నిర్ణయిస్తారని ప్రశ్నించింది. ఎన్టీఆర్ మురలీధర్ రావు కమిషన్ సిఫారసు ప్రకారం బి సి రిజర్వేషన్లను 25–44% పెంచినప్పుడు జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికన పెంచారని 1986 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ప్రశ్నించింది. పెన్షన్ రిజర్వేషన్లను కొట్టివేసింది. 2010లో కష్ణమూర్తి వర్సెస్ కర్ణాటక ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 50% రిజర్వేషన్లను పెట్టినప్పుడు జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికన అమలు చేస్తామని ప్రశ్నించింది. చివరకు రిజర్వేషన్లు చెల్లవని సుప్రీంకోర్టు కొట్టివేశారు. జనాభా లెక్కల వివరాలు శాస్త్రీయంగా ఉంటే ఆ మేరకు పెంచవచ్చని తీర్పు చెప్పారు. ఇలా వందల కేసుల్లో సుప్రీం కోర్టు హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన దానికి చీమకుట్టినట్టు కూడా లేదు.రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్ సిఫార్సుల ప్రకారం కులగణన చేయాలి. జనాభా లెక్కలు లేనందువలన రిజర్వేషన్ల శాతం ఎంత శాతం నిర్ణయించాలని అంశంపై మొదటినుంచి బీసీ కమిషన్ లో ఇబ్బంది పడుతున్నాయి. ఎప్పుడో 1931 లో బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన కులాల వారి లెక్కల పై ఆధారపడి నిర్ణయాలు జరుగుతున్నాయి ఈ లెక్కలు జాతీయస్థాయిలో ఒకే రకంగా లేవు. జనాభా అభివృద్ధి రేటు అన్ని కులాలలో ఒకే రకంగా లేదు మత విశ్వాసాలు సంప్రదాయాలలో కొన్ని వర్గాల్లో కుటుంబ నియంత్రణ పాటించకపోవడంతో వృద్ధిరేటులో తేడాలున్నాయి. అందుకే జనాభా గణనలో కుల గణన చేపట్టాలని 1953 లో కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజ్యాంగబద్ధమైన కాకా కాలేలకర్ కమిషన్, 1961 లో జనాభా లెక్కల్లో కులాల వారి లెక్కలు తీయాలని సిఫార్సు చేసింది. అలాగే రెండవసారి 1978లో కేంద్ర ప్రభుత్వం నియమించిన మండల్ కమిషన్ జనాభా లెక్కలు తీయాలని సిఫార్సు చేసింది. ఏపీ ప్రభుత్వం నియమించిన అనంతరామన్ కమిషన్ 1968, వీరప్ప కమిటీ 1975, మురళీధర్ రావు కమిషన్ 1982 బీహార్ ప్రభుత్వం నియమించిన బీహార్ కమిటీ 1951, మంగారి లాల్ కమిషన్ 1978, సిన్హా, కమిషన్ 1994, అలాగే గుజరాత్ ప్రభుత్వం నియమించిన ఎల్ ఆర్ బక్షి కమిషన్ 1972, సివి రానే కమిషన్ 1981, ఆర్ సి మంకడ కమిషన్ 1987, హర్యానా ప్రభుత్వం నియమించిన గుర్నమ్ సింగ్ కమిషన్ 1991, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన హిమాచల్ ప్రభుత్వం కమిషన్ 1951, 1970, 1993, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం నియమించిన పివి గజేంద్ర గాడ్కార్ కమిషన్ 1967, జె ఎస్ వాజర్ కమిటీ 1969, కర్ణాటక ప్రభుత్వం నియమించిన సార్ మిలర్ కమిటీ 1918, నాగన్న గౌడ కమిటీ 1961. హవనూర్ కమిషన్1975, వెంకటస్వామి కమిషన్ 1985, చిన్నపరెడ్డి కమిషన్ 1990, కేరళ ప్రభుత్వం నియమించిన విశ్వనాథన్ కమిటీ 1961, జి. కుమార పిళ్లై కమిషన్ 1965. ఎంపి దామోదరం కమిషన్ 1970, మధ్య ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రాంజీ మహాజన్ కమిషన్ 1980, మధ్యప్రదేశ్ ప్రభుత్వం కమిషన్ 1984, మహారాష్ట్ర ప్రభుత్వం నియమించిన బీడీ క్ కమిటీ 1961, పంజాబ్ ప్రభుత్వం నియమించిన పంజాబ్ ప్రభుత్వం కమిషన్ 1951, బ్రష్ బన్ కమిటీ 1965, హర్ చరణ్ సింగ్ కమిషన్ 1975, తమిళనాడు ప్రభుత్వం నియమించిన ఏఎస్ సత్తా నాథన్ కమిషన్ 1969, జెఎ అంబా శంకర్ కమిషన్ 1982, యుపి నియమించిన చిన్న చెడ్ లాల్ సాది కమిషన్ 1976 లతోపాటు 1994 తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నియమించిన అన్ని బీసీ కమిషన్ లు కూడా కులాల వారిలెక్కలు తీయాలని సిఫార్సు చేస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గాని, ప్రస్తుతం పాలించే బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల ఉన్న వ్యతిరేక వైఖరితోనే కులాల వారి లెక్కలు తీయడానికి ముందుకు రావడం లేదు. అలాగే కర్ణాటక ప్రభుత్వం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి వెంకటస్వామి కమిషన్ ఆధ్వర్యంలో జనాభా లెక్కలు తీసింది. అనేక రాష్ట్రాల కులాల వారిగా జనాభా లెక్కలు తీశారు. తెలంగాణ సమగ్ర సర్వే పేరుతో తీశారు. బీసీ జనాభా 52% తేలింది. అలాగే ఆంధ్ర,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో తీశాయి. కానీ, వీటికి చట్టబద్ధత లేదని కోర్టు అంగీకరించడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతిసారీ బీసీ జనాభా లెక్కలు తీస్తారు. ఒక్కొక్కసారి వివిధ రకాల వారి అవసరాలకు తగ్గట్లుగా బీసీల జనాభా శాతం నిర్ణయిస్తున్నారు. ఇలా ప్రతి రాష్ట్రంలో రూ : వేల కోట్లు బడ్జెట్ కేటాయించి జనాభా లెక్కలు విడివిడిగా తీస్తున్నారు. ఇప్పుడు ఇందులో తీస్తే ఖర్చు తగ్గుతుంది. చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఉంటుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో బీసీ జనాభా లెక్కలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలనిలెక్కలు తీయాలని సిఫార్సు చేస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గాని, ప్రస్తుతం పాలించే బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల ఉన్న వ్యతిరేక వైఖరితోనే కులాల వారి లెక్కలు తీయడానికి ముందుకు రావడం లేదు.

స్వర్గీయ ఎన్టీ రామారావు, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సుల ప్రకారం బి సి రిజర్వేషన్లను 25 నుంచి 44 శాతం పెంచితే జనాభా లెక్కలు లేవని హైకోర్టు కొట్టివేసింది, అలాగే కర్ణాటక ప్రభుత్వం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించి వెంకటస్వామి కమిషన్ ఆధ్వర్యంలో జనాభా లెక్కలు తీసింది. అనేక రాష్ట్రాల కులాల వారిగా జనాభా లెక్కలు తీశారు. తెలంగాణ సమగ్ర సర్వే పేరుతో తీశారు. బీసీ జనాభా 52% తేలింది. అలాగే ఆంధ్ర,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో తీశాయి. కానీ, వీటికి చట్టబద్ధత లేదని కోర్టు అంగీకరించడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతిసారీ బీసీ జనాభా లెక్కలు తీస్తారు. ఒక్కొక్కసారి వివిధ రకాల వారి అవసరాలకు తగ్గట్లుగా బీసీల జనాభా శాతం నిర్ణయిస్తున్నారు. ఇలా ప్రతి రాష్ట్రంలో రూ: వేల కోట్లు బడ్జెట్ కేటాయించి జనాభా లెక్కలు విడివిడిగా తీస్తున్నారు. ఇప్పుడు ఇందులో తీస్తే ఖర్చు తగ్గుతుంది. చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఉంటుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో బీసీ జనాభా లెక్కలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలనితమిళనాడు ప్రభుత్వం 2006లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాసింది. అలాగే 2014లో ఏపీ రాష్ట్ర అసెంబ్లీ కూడా కులాల వారిగా జనాభా లెక్కలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. 2019 డిసెంబర్ నెలలో మహారాష్ట్ర అసెంబ్లీ లో కులాల వారీగా బీసీ జనాభా లెక్కలు తీయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. బీహార్ అసెంబ్లీ కూడా జనాభా లెక్కల్లో కులాల వారి లెక్కలు తీయాలని తీర్మానం చేసింది. ఇలా ఇప్పటికి దాదావు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ప్రభుత్వాలు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన స్పందన లేదు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కేటాయింపు కోసం ఇతర రిజర్వేషన్ల కోసం ఇతర అవసరాల కోసం ఎప్పటికప్పుడు ఆయా రాష్ట్రాలు బీసీ జనాభా లెక్కలు తీశాయి. కానీ వీటికి చట్టబద్ధత లేదని కోర్టులు కొట్టివేశారు. 1984 ఏపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా జనాభా లెక్కలు తీశారు. 2016లో ఏపీలో కులాల వారి లెక్కలు తీశారు. కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు కూడా బడ్జెట్ కేటాయించి నాలుగు సార్లు కులాల వారి లెక్కలు తీశారు. కానీ వీటికి చట్టబద్ధత లేదని కోర్టు అంగీకరించడం లేదు. ఈ దేశంలో అన్ని వర్గాల వివరాలను జనాభా గణన ద్వారా సేకరిస్తున్నారు. చివరకు వులులు, జంతువులు వివరాలు కూడా ప్రభుత్వం దగ్గర ఉంది. కానీ బీసీ కులాల వారిగా జనాభా లెక్కలు లేకపోవడం అన్యాయం. బీసీ జనాభా లెక్కలు సేకరిస్తే జరిగే నష్టం ఏమిటి? అనే ప్రశ్నకు జవాబు లేదు. కేవలం ఊహాజనితంగా కులాల వారి లెక్కలు చేయడం వలన కులతత్వం పెరుగుతుందని పని లేని విమర్శలు చేస్తుంటారు. ఇది ఊహ మాత్రమే ఎందుకంటే మతాల లెక్కలు తీస్తున్నారు. మతతత్వం పెరుగుతుందా! అలాగే ఎస్సీ ఎస్టీ కులాల వారి లెక్కలు తీయడం లేదా? ఏమైనా కులతత్వం పెరిగిందా? అలాగే ఏ కులం వారు ఆ కులాలు లోనే ఉంటారు. కేవలం ప్రభుత్వం అభివృద్ధి పథకాలకు, రిజర్వేషన్లకు, పరిపాలన సౌకర్యాలకు కులాల వారి లెక్కలు ఉపయోగపడుతున్నాయి. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి జనాభా గణనలో బీసీ కులాల వారి లెక్కలు తీసే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఉంది. జనాభా గణన కాలమ్స్ లో ఒక కాలమ్ పెరుగుతుంది. ఒక్కపైసా అదనంగా ఖర్చు కాదు. పైగా ప్రభుత్వానికి చట్టపరమైన, పాలనపరమైన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి కులాలవారి కాలం చేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ఉంటే, రాజ్యాంగాన్ని సవరించి ఆర్టికల్ 15(4),16(4), 340 లో ఉన్న వెనుకబడిన తరగతులు అనే పదాన్ని తొలగించి వెనుకబడిన కులాలుగా మార్చి. ఆర్టికల్ 46 లో సోషల్ ఈ అండ్ ఎడ్యుకేషనల్ ఇ బ్యాక్వర్డ్ క్యాస్ట్ అనే వాక్యాన్ని చేర్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించాలి. మన దేశంలో దేశంలో బీసీలు పశువుల కంటే హీనంగా బ్రతుకుతున్నారు. ఇకప్రభుత్వరంగంలో వెనుకబ డిన కులాలకు కల్పించిన రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసే సౌలభ్యం కలుగు తుంది. జనాభా లెక్కల సేకరణతోపాటు బీసీ కులాల గణనను కూడా చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, తమిళనా డు సహా పలు రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన విషయం అందరికీ తెలిసిందే. ఇక పులులు, నక్కలు కుక్కలు. పందులు, గొర్రెలు, లెక్కలు ఉంటాయి కానీ పాలకులు బీసీ కులాలు గా ఎందుకు లెక్కించుట బడక పోవడం బీసీ కులాలకు అన్యాయం జరగడం లేదా.? బీసీలు ఓటు బ్యాంకుగా చూస్తున్నారా పాలకులు బీసీ ప్రధాని ఉండే ఇంత నిర్లక్ష్యం ఎందుకు. ఇకనైనా బీసీలు సంఘటితంగా పోరాటం చేయగలిగితే మన హక్కులను సాధించుకున్న గలుగుతాం. బీసీలకు న్యాయం కావాలంటే మాటలు, సభల హడావుడి అవసరం లేదు. చట్టబద్ధమైన చర్యలు, రాజ్యాంగ సవరణ దిశగా స్పష్టమైన అడుగులు కావాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి నుంచి దూరంగా ఉండటం, మళ్లీ మళ్లీ మభ్యపెట్టే చర్యలే తీసుకోవడం, ఇది వారి నిజమైన మానసికతను బహిరంగం చేస్తోంది.

# వెలుతురు

తెలుగు దిన పత్రిక




**పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అశోక్ నగర్ కాలనీవాసులు**

*ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్*



## విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

- అనారోగ్యంతో ఈ తెల్లవారుజామున కన్నుమూత
- విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకులను అలరించిన కోట
- నాలుగు దశాబ్దాల ప్రయాణంలో 750కిపైగా సినిమాలు

**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు ఈ ఉదయం కన్నుమూశారు. వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసి 'కోట'గా చిరపరిచితులైన ఆయన ఈ తెల్లవారుజామున ఫిలింనగర్‌లోని ఆయన నివాసంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. కోట శ్రీనివాసరావు 1942 జులై 10న కృష్ణా జిల్లా

# భోనాల సంబరం..

ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన రేవంత్ రెడ్డి

ఇతర మంత్రులు కూడా ఈ వేడుకలో పాల్గొన్న వైనం

ప్రత్యేక పూజలు చేసిన సీఎం, మంత్రులు







**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నాడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి లష్కర్ బోనాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు కేబినెట్ సహచరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. మహిళా భక్తులు అన్నం, బెల్లం, పెరుగు, వేప ఆకులతో వండిన 'బోనం'ను అమ్మవారికి సమర్పించారు. ఆలయం, దాని చుట్టుపక్కల వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. సంప్రదాయ వస్త్రధారణతో ఉన్న మహిళలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ పండుగ తెలంగాణ విశిష్ట

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు పూర్తి

- నేడు నీటిని విడుదల చేయనున్న మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నేటి



## సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దంపతులు

- అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు
- మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ
- శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు
- రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న
- అమ్మవారి బోనాల ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి
- తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయడం జరిగింది
- జూన్ 26 న గోల్కొండ బోనాలతో ప్రారంభమైన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జూలై 1 బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణం ఆదివారం రోజున చారిత్రాత్మక లష్కర్ బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి
- సర్వేజన సుఖినోభవంతు అందరూ బాగుండాలని తెలంగాణ సంక్షేమం అభివృద్ధి బాగుండాలని అమ్మవారిని వేడుకున్న

**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**

## తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి... అరెస్ట్ చేయాలి

- కవిత డిమాండ్

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కవిత సంబరాలు
- కవితకేంటి సంబంధం అంటూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు
- డీజీపీకి, శాసనమండలి చైర్మన్ కు కవిత ఫిర్యాదు



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ డీజీపీకి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఆమె వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని, అతడిని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## నటుడు కోట శ్రీనివాస్‌రావు మృతికి ప్రధాని మోదీ సంతాపం



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
విలక్షణ నటుడు కోట శ్రీనివాస్‌రావు మృతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కోట శ్రీనివాస్‌రావు తన అద్భుతమైన నటనతో నాలుగు దశాబ్దాలపాటు ప్రేక్షకులను అలరించారని ప్రధాని



## రాజ్యసభకు నలుగురు ప్రముఖులు..

- నామినేట్ చేసిన రాష్ట్రపతి

**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. పలువురు సభ్యుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త సభ్యులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్యం, సైన్స్, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో విశేష సేవలందించిన ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్

## సింగపూర్ పర్యటనకు వెలుతున్న సీఎం చంద్రబాబు

- ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్ పర్యటన
- చంద్రబాబుతో పాటు వెళ్లనున్న మంత్రులు లోకేశ్, భరత్, నారాయణ, అధికారులు
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా




**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 30 వరకు ఆయన పర్యటన సాగనుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్,

## అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలెట్లను బాధ్యుల్ని చేయడం తగదు

- జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- ప్రాథమిక నివేదిక సమర్పించిన ఏఏఐబీ
- పైలట్లదే తప్పు అనేలా కొన్ని వార్తలు
- ఖండించిన భారత పైలట్ల సంఘం



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై భారత పైలట్ల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనలో పైలట్లదే తప్పు అనే విధంగా వచ్చిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్

వెలుతురు

## రక్తపు మడుగులో క్యూ న్యూస్ ఆఫీసు..



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
ఆదివారం రోజున బోడుప్పల్ లో ఉన్న క్యూ న్యూస్ ఆఫీసు పైన దాదాపు 50 మందికి పైగా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అనుచరులు దాడి చేసి విచక్షణ రహితంగా దాడి చేసి, పర్నిచర్ ద్వసం చేయడం తోపాటు, మల్లన్న పైన దాడి చేసి హత్య చేయాలని చూసిన ,ప్రతి ఒక్కరినీ చట్ట పరంగా శిక్షించాలని,బీసీ సంఘాల సమన్వయ కమిటీ, గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి,ఈ దాడిని తీవ్రంగా ఖండించడం తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీ వెంటనే ఏ1 గా కల్వకుంట్ల కవిత పైన వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీసీ సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్, బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాల్ రాజ్ గౌడ్, గౌడ సమన్వయ కమిటీ కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, సంగెం సూర్యా రావు,దేశగాని సాంబ శివ గౌడ్,బిక్షపతి ,గజ్జె శ్రీనివాస్ గౌడ్ తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అశోక్ నగర్ కాలనీవాసులు



**బేల వెలుతురు జూలై 13:**
బేల మండలంలోని అశోక్ నగర్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే ని కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ శ్రీపోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కాలనీవాసులకు మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కాలనీలో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంద్రజిత్ నవీన్ మహేష్ గణేష్ రఘుపతి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ కట్ట మైసమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న సంగప్ప





**నారాయణఖేడ్ వెలుతురు జూలై 13:**
నారాయణఖేడ్ లో జరుగుతున్న కట్టమైసమ్మ వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మవారు అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, సకాలంలో వర్షాలు పడాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. మైసమ్మ ను దర్శించుకున్న సంగప్ప ను ఆలయ కమిటీ తరపున గొల్ల సాయి ప్రభాకర్, రవి తదితరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్, మండల అధ్యక్షుడు దశరథ్ కురుమ, యువ మార్చ కన్వీనర్ పట్నం మాణిక్, బీజేపీ నాయకులు మేకల జ్ఞానేశ్వర్, సాయేందర్, లోకేష్ ,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత

కంకిపాడులో జన్మించారు. 1968లో రుక్మిణిని వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. కొడుకు కోట ప్రసాద్ 21 జూన్ 2010లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నాలుగు దశాబ్దాలపాటు తెలుగు తెరను ఏలిన ఆయన 750కి పైగా సినిమాల్లో నటించారు. కోట శ్రీనివాసరావు సినిమాల్లోకి రాకముందు భారతీయ స్టేట్ బ్యాంకులో పనిచేశారు. తన నటనతో విలనిజానికి కొత్త భాష్యం చెప్పిన ఆయన రంగస్థల నటుడిగా ఎన్నో ఏళ్లపాటు అలరించారు. ప్రాణం ఖరీదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. కెరియర్ తొలినాళ్లలో సహాయ నటుడిగా, విలన్‌గా నటించారు. టాలీవుడ్ అగ్రహీరోలు సూపర్ స్టార్ కృష్ణ, చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేశ్, మహేశ్‌బాబు, పవన్ కల్యాణ్, సాయిధరమ్ తేజ్ వంటి పాత, కొత్తతరం నటులతో కలిసి నటించారు. ప్రతిఘటన సినిమాతో ఆయన పేరు తెలుగు చిత్ర పరిశ్రమలో మార్మోగిపోయింది. అహనా పెళ్లంట సినిమా ఆయనలోని మరో నటుడిని వెలికితీసింది. అందులో ఆయన నటించిన పిసినారి పాత్ర నభూతో నభవిష్యత్. ఇక, ఖైదీ నంబర్ 786, యముడికి మొగుడు, బొబ్బిలి రాజా, యమలీల, శివ, సంతోషం, బొమ్మరిల్లు, అతడు, రేసుగుర్రం, ఇంట్లో ఇల్లాలు.. వంటింట్లో ప్రియురాలు వంటి సినిమాలు ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

## బోనాల సంబరం..

సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది. 'రంగం'తో ఈ పండుగ ముగుస్తుంది. ఈ 'రంగం'లో అవివాహిత మహిళ రాష్ట్ర భవిష్యత్తు గురించి అంచనాలను వెల్లడిస్తారు. ఆ తర్వాత ఘట్టాల ఊరేగింపు జరుగుతుంది. దీని తరువాత అమ్మవారి చిత్రపటాన్ని మోస్తున్న అలంకరించిన ఏనుగుతో ఊరేగింపు ఉంటుంది. పసుపు, కుంకుమ పూసుకున్న పోతరాజులు లయబద్ధమైన డప్పుల శబ్దానికి నృత్యం చేస్తూ ఊరేగింపుగా వివిధ ప్రాంతాల గుండా వెళతారు. ఆషాఢ బోనాలు హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో మహంకాళి అమ్మవారిని ఆరాధించే పండుగ. భక్తులు, ముఖ్యంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన కుండలలో ఆహారం రూపంలో నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ పండుగలో భాగంగా ప్రజలు 'రంగం' లేదా భవిష్యత్తు అంచనా, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు.

సికింద్రాబాద్‌లో జరిగే బోనాలను లష్కర్ బోనాలు అని కూడా పిలుస్తారు. ఇది హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల్లో దాదాపు నెలరోజుల పాటు జరిగే సంప్రదాయ పండుగలో రెండవ దశ. ఈ పండుగ గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయంలో ప్రారంభమైంది. పాతబస్తీలోని లాల్ దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయం, హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయాల్లో వచ్చే ఆదివారం ఉత్సవాలు జరగనున్నాయి. సుమారు 150 సంవత్సరాల క్రితం కలరా వ్యాధి తీవ్రంగా ప్రబలిన తర్వాత ఈ పండుగ మొదట జరుపుకున్నారని నమ్ముతారు. మహంకాళి అమ్మవారి కోపం వలనే ఈ మహమ్మారి వచ్చిందని ప్రజలు నమ్మి, ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించడం ప్రారంభించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది.

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు పూర్తి





(సోమవారం) నుంచి 1500క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆదివారం నాడు ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో యూటీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో రోజు కు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన బిసి నేత పానగంటి విజయ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బిసి ప్రతినిధుల,వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షుడు లను కలిసి అభినందించడం జరిగింది అని అన్నారు. బీసీ రిజర్వేషన్ ల చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక ఎన్నికలు పూర్తయ్యే వరకు బిసి లు,బిసి సంఘాలు అప్రమత్తంగా ఉండి హక్కులను సాధించుకోవాలని కోరారు. బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ లకు మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ తదితర బిసి నేతలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం హర్షణీయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ)**



**అధిబట్ల వెలుతురు జూలై 13:**
ఇబ్రహీంపట్నం అధిబట్ల మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గలను దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలో పోటీ చేయటానికి 42శాతం రిజర్వేషన్లు కలిపిస్తుక్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీసీ ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాల అభిషేకం చేశారు, ఈసందర్భంగా ఈసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో బిసి లు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయటానికి 42శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తెలంగాణా రాష్ట్ర మంత్రి వర్గం చరిత్మాత్మక నిర్ణయం తీసుకోవటం హర్షణీయం అన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనికే దక్కుతుంది అన్నారు ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి తెలంగాణ రాష్ట్రమంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె రజనీకాంత్ గౌడ్, జోగుల సురేష్, పల్లె సాయి బాబా గౌడ్, గుడిదేవుని దర్శన్ గౌడ్, గజ్జల బాబు, పల్లె సత్తి గౌడ్, ముత్యాల శ్రీహరి, జి నరసింహ, పుట్ట సందీప్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభకు నలుగురు ప్రముఖులు..

80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.
ఇదీ నేపథ్యం..

ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.
సదానందన్ మాస్తే.. కేరళలో అట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త.
హర్ష్ వర్ధన్ ష్రింగ్లా.. భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త.
డాక్టర్ మీనాక్షి జైన్.. ప్రముఖ చరిత్రకారిణి, విద్యావేత్త.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలెట్లను బాధ్యుల్ని చేయడం తగదు

ఇండియా (ఏఎల్పీఏ) తప్పుబట్టింది. ఈ నివేదికలో పైలట్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని సూచించడం పట్ల సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించగా, ఒక్కరు మాత్రమే బయటపడ్డారు. జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ 171, టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే కుప్పకూలింది. భారత విమాన ప్రమాద దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, టేకాఫ్ సమయంలో ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిపివేయబడిందని గుర్తించారు. ఆ సమయంలో ఒక పైలట్ మరొకరిని "ఎందుకు ఇంధనాన్ని కట్ చేశావు?" అని ప్రశ్నించగా, నేను ఆఫ్ చేయలేదని మరో పైలట్ జవాబిచ్చినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో రికార్డైందని నివేదిక తెలిపింది. అయితే, ఏఎల్పీఏ ఈ నివేదికను విమర్శిస్తూ, దర్యాప్తు పక్షపాతంతో కూడుకున్నదని, పారదర్శకత లోపించిందని ఆరోపించింది. దర్యాప్తు ప్రక్రియలో పైలట్లను కనీసం పరిశీలకులుగా చేర్చాలని డిమాండ్ చేసింది.

ఈ ఘటనకు సంబంధించి మీడియాలో వస్తున్నవి అసంబద్ధ ఊహాగానాలు అంటూ సంఘం ఖండించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కూడా, ఈ నివేదిక ప్రాథమికమైనదని, తుది నివేదిక వచ్చే వరకు ఎవరినీ నిందించవద్దని సూచించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బోయింగ్ 787-8 విమానంలో ఉన్న ఇంధన స్విచ్‌లు జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. వాటిని అనుకోకుండా మార్చడం కష్టం. అయినప్పటికీ, ఈ స్విచ్‌లు ఎందుకు కట్‌ఆఫ్ స్థితికి మారాయనే దానిపై దర్యాప్తు కొనసాగుతోంది. పైలట్ల సంఘాలు ఈ ఘటనలో సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాలను కూడా పరిశీలించాలని కోరుతున్నాయి.


## తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి...
# అరెస్ట్ చేయాలి

వివరాల్లోకి వెళితే..
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ఎమ్మెల్సీ కవిత హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. దీనిపై తీన్మార్ మల్లన్న స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్లకు, కవితకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమెపై కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. బీసీలతో ఆమెకు కంచం పొత్తు ఉందా, మంచం పొత్తు ఉందా అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం చెలరేగింది.
మల్లన్న వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఆయన కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసమైంది. తనపై, జాగృతి కార్యకర్తలపై కాల్పులకు పురిగొల్పేలా మల్లన్న మాట్లాడారని కవిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజకీయాల్లోకి వచ్చే మహిళలను కించపరిచేలా మాట్లాడటం సరికాదని, బీసీల పక్షాన పోరాడుతున్నందుకే తనపై ఉద్దేశపూర్వకంగా దాడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు.
మరోవైపు, తన కార్యాలయంపై దాడి జరిగిన ఘటనపై తీన్మార్ మల్లన్న కూడా స్పందించారు. కవిత అనుచరులు తనపై హత్యాయత్నం చేశారని, తన గన్‌మెన్ గాల్లోకి కాల్పులు జరపడంతో ప్రాణాలతో బయటపడ్డానని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాలతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

## నటుడు కోట శ్రీనివాస్‌రావు మృతికి ప్రధాని మోదీ సంతాపం

కీర్తించారు. నటన మాత్రమే కాకుండా కోట పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనవంతు పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. కాగా కోట శ్రీనివాస్ రావు వృద్ధాప్యసంబంధ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. కోట శ్రీనివాస్‌రావు మనవడు శ్రీనివాస్ చేతుల మీదుగా కోట అంతిమ సంస్కారాలు జరిగాయి. కోట తన కెరీర్ మొత్తంలో 750కిపైగా సినిమాల్లో నటించారు. విలక్షణమైన నటనతో ఆయన తెలుగు సీనిరంగంలో తనదైన ముద్ర వేశారు.


## సింగపూర్ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు




నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు బృందం అక్కడి ప్రభుత్వ పెద్దలతో మరియు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా తెలియజేస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగనున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తున్నారు. గతంలో కూడా ఆయన పలుమార్లు విదేశాల్లో పర్యటించి భారీ ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో సఫలమయ్యారు. సింగపూర్ పర్యటన కూడా అదే కోవలో జరుగుతుందని భావిస్తున్నారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. అంతేకాకుండా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉత్తమ విధానాలను కూడా స్వీకరించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# 75 ఏండ్లు దాటితే దిగిపోవాల్సిందే..!

**రాజకీయ నాయకుల రిటైర్మెంట్ గురించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.**




**హైదరాబాద్, జూలై 13 (వెలుతురు):** రాజకీయ నాయకుల రిటైర్మెంట్ గురించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా సరే 75 ఏండ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని, వేరే వాళ్లకు పని చేసే అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బుధవారం జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగవత్ పాల్గొని మాట్లాడారు. ఈ క్రమంలో రిటైర్మెంట్‌పై సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అన్న వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. 'ఏక్ బార్ పింగ్లే నే కహా థా.. 75 వర్ష్ కే హెూనే కే బాద్ అగర్ ఆప్‌కో శాల్ దేకర్ సమ్మానిత్ కియా జాతా హై, ఇస్‌కా మత్‌లబ్ హై కీ ఆప్‌కో అబ్ రుక్ జానా చాహియే, ఆప్‌కీ ఆయూ హెూ చుకీ హై, హట్ జాయీయే ఔర్ దూస్‌రో కో ఆగే ఆనే దీజియే (ఒకసారి పింగ్లే ఇలా అన్నారు.. మీకు 75 ఏండ్లు వచ్చిన తర్వాత, శాలువా కప్పి సన్మానం చేశారంటే, ఇక దిగిపోవలసిన సమయం వచ్చింది. మీ వయసు అయిపోయింది. పదవి నుంచి తప్పుకుని, వేరేవాళ్లకు అవకాశం ఇవ్వాలని అర్థం)' అని పింగ్లే వ్యాఖ్యలను ఉటంకిస్తూ భాగవత్ అన్నారు. పింగ్లే ఎంతో అంకితభావంతో దేశానికి సేవ చేశారన్న భాగవత్.. నిర్దిష్ట వయస్సు రాగానే పదవి నుంచి గౌరవంగా దిగిపోవాలన్న సిద్ధాంతాన్ని పింగ్లే బలంగా నమ్మారని గుర్తు చేశారు. ప్రస్తుతం భాగవత్ చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్‌గా మారింది.

## ప్రతిపక్షాల విమర్శలు

భాగవత్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీ నేతలు స్పందించారు. ప్రధాని మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ అన్నారు. 'పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకొని భారత్‌కు వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నాటికి మోదీకి 75 ఏండ్లు పూర్తవుతాయన్న విషయాన్ని ఆరెస్సెస్ చీఫ్ గుర్తు చేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏండ్లు నిండుతాయన్న విషయాన్ని మోదీ కూడా ఆయనకు గుర్తు చేయాలి. ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అని జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. '75 ఏండ్లు నిండగానే ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, జశ్వంత్ సింగ్‌తో మోదీ బలవంతంగా పదవీ విరమణ చేయించారు. అదే రూల్‌ను మోదీ ఇప్పుడు తనకు అన్వయించుకొంటారో లేదో చూడాలి' అని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.

## అమిత్ షా రిటైర్మెంట్ ఇలా..

యాదృచ్ఛికమో మరేమో గానీ.. రిటైర్మెంట్‌పై బుధవారం నాగ్‌పూర్‌లో ఒకవైపు భాగవత్ సంచలన వ్యాఖ్యలు చేయగా.. అదే రోజు అహ్మదాబాద్‌లో జరిగిన మరో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత, హెూంమంత్రి అమిత్‌షా కూడా తన పదవీ విరమణ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రిటైరయ్యాక శేష జీవితాన్ని వేదాలు, ఉపనిషత్తులు చదవడానికి, ప్రకృతి సేద్యం చేయడానికి వెచ్చిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం అమిత్ షా వయసు 60 ఏండ్లు. కాగా.. బీజేపీలో రిటైర్మెంట్ వయసు గురించి అమిత్ షా గతంలోనూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 75 ఏండ్లు పైబడిన వారికి టికెట్లు ఇవ్వబోమని, ఇది పార్టీ నిర్ణయమని 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ది వీక్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షా తేల్చిచెప్పారు. దీంతో బీజేపీలో రిటైర్మెంట్ వయసు 75 ఏండ్లు అన్న చర్చ పెద్దయెత్తున జరిగింది.

## ప్రధాని మోదీని ఉద్దేశించేనా?

ఈ ఏడాది సెప్టెంబర్ 17తో ప్రధాని మోదీకి 75 ఏండ్లు నిండుతాయి. దీంతో మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. గడిచిన 11 ఏండ్లలో ప్రధాని హెూదాలో ఆయన ఈ కార్యాలయానికి రావడం అదే తొలిసారి. ఈ క్రమంలో శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అప్పట్లో కీలక వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ నియమాల ప్రకారం.. 75 ఏండ్లకు రిటైర్ కావాలి. సెప్టెంబర్‌లో తాను దిగిపోనున్నట్టు లేఖ ఇవ్వడానికే మోదీ ఈ కార్యాలయానికి వచ్చారేమో' అని ఆయన అప్పట్లో అనుమానం వ్యక్తం చేశారు. కాగా, ప్రధాని మోదీ వారసుడిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేరును కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. అయితే, ఈ వాదనను ఫడ్నవీస్ కొట్టిపారేశారు. ఇదిలాఉండగా.. ఆరెస్సెస్ చీఫ్ పదవికి ఎలాంటి వయసు పరిమితి లేదని, స్వచ్ఛందంగానే దిగిపోవడం తప్ప ఏజ్ లిమిట్ అనేది లేదని నాగ్‌పూర్ యూనివర్సిటీ పూర్వ అధ్యాపకులు, ఆర్థికవేత్త డాక్టర్ శ్రీనివాస్ ఖందేవాలే అన్నారు. అయితే, బీజేపీలో అనధికారికంగా రిటైర్మెంట్ వయసు అనేది మాత్రం ఉన్నదని ఆయన గుర్తు చేశారు.



# విజయవంతంగా..!

- హలో మిత్రమా...ఛలో వెలువర్తి.
- ఘనంగా పూర్వ విద్యార్థుల రజతోత్సవం.
- 25 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి.
- పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక.
- ఎన్నో భావోద్వేగ దృశ్యాలు.

**మేడిపల్లి వెలుతురు జులై 13:**
యాదాద్రి జిల్లా వలిగొండ మండలం వెలువర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వెలువర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.25 సంవత్సరాల తరువాత కలిసిన మిత్రులు యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని..చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయతను పంచుకున్నారు.అప్పటి స్నేహితులు అందర్నీ కలిసి వారితో ముచ్చటిస్తూ.. అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటుంటే..ఆ అనుభూతి వర్ణణాతీతం.ప్రస్తుతం ఆయా రంగాల్లో సెటిల్ అయిన వారు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.పాతిక సంవత్సరాల తరువాత అందరం ఒకే వేదిక వద్ద కలుసుకోవడంతో అందరు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పుర్వ విద్యార్థులు పాల్గొన్నారు.25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చదువుకున్న పాఠశాలకు కొంత అర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## కల్వకుంట్ల కవిత కి తీన్మార్ మల్లన్న బహిరంగంగా క్షేమపణ చెప్పాలి

**- తొన్నుపూరి శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
కల్వకుంట్ల కవిత ఎంఎల్సీ మీద జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ వెంటనే క్షమాపణ చెప్పాలి. పైగా అన్న మాటలు తెలంగాణ ప్రజల ఊత పదం అని సమర్థించుకోవడం దుర్మార్గం తీన్మార్ మల్లన్న మాట్లాడటం తొలిసారి కాదు. గతంలో కేసీఆర్ మీద, కేటీఆర్ మీద, ఇతర నాయకుల మీద కూడా ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడు.మీడియా హౌస్ ముసుగులో ప్రజా ప్రతినిధులను ఆధారాలు లేకుండా నిందించడం, అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు, మహిళా నాయకురాలు కవిత కు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం..

- **తోటకూర వజ్రేష్ యాదవ్.**
- **బోడుప్పల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.**
- **హాజరైన మాజీ మేయర్ అజయ్ యాదవ్.**

**మేడిపల్లి వెలుతురు జూలై 13:**
సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24,25 డివిజన్ పరిధిలో%ా%బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి,కార్పొరేటర్లతో కలిసి







పరిశీలించారు.త్వరగా ఇల్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.డివిజన్ లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి అందుతోందని తెలిపారు.వానాకాలం సీజన్లో పంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు.తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి,వారిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్,సుమన్ నాయక్,బొమ్మక్ కళ్యాణ్,జక్కుల పద్మా రాములు,గుర్రాల రమా వెంకటేష్ యాదవ్,నాయకులు తూర్పాటి యాదగిరి,దానగళ్ళ యాదగిరి, ఇందిరమ్మ కమిటి సభ్యులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం...

**మేడిపల్లి వెలుతురు జులై 13:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ...బోడుప్పల్ నగరపాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్




యాదవ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్,రసాల వెంకటేష్ యాదవ్,కల్యాణ్,నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అంశ బొడ్రాయి పండగ

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**



**కూకట్ పల్లి జూలై 13 వెలుతురు:**
నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామ దేవతకు ప్రతినిధిగా భావిస్తారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఆదివారం ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శీతలంబ బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామంలో అరిష్టం ఏర్పడినప్పుడు, కలరా, మశూచి లాంటి వ్యాధులు ఆ ఊర్లోకి ప్రవేశించకుండా గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట చేస్తారని, దీనిని మహాలక్ష్మి అంశగా భావిస్తారని ఈ బొడ్రాయి ప్రతిష్ఠిస్తే ఆ గ్రామానికే చలువ చేకూరుస్తుందని అన్నారు. నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామ దేవతకు ప్రతినిధిగా భావిస్తారని, ఇది గ్రామానికి ధ్వజస్థంభం లాంటిదని, ఈ బొడ్రాయి ప్రతిష్టించే ఆ గ్రామంలోని ప్రజలకు శుభం చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే పెళ్లిళ్లు చేసుకుని వెళ్లి వేరే చోట ఉండే ఇంటి ఆడపడుచులందరినీ పిలిపిస్తారని ఆడపడుచుల ఆశీస్సులు గ్రామానికి కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, ఇమ్ము, రాము గౌడ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**మునుగోడు, జూలై 13 (వెలుతురు):**
ఈనెల 15వ తేదీన దేవరకొండలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్లగొండ జిల్లా 23వ మహాసభలను సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాసంఘాలు,రైతులు, రైతు కూలీలు జయప్రదం చేయాలని నల్గొండ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పిలుపునిచ్చారు.

## బిజెపి దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**- నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**

**వెల్తురు న్యూస్, అచ్చంపేట/చారకొండ జూన్ 13:**



చారగొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ దిమ్మెకు ఉన్నటువంటి జెండా పైపును కొంతమంది దుండగులు ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు బిజెపి నాయకులు ఆ గ్రామంలోని దిమ్మె వద్దకు చేరుకొని పరిశీలించి చారకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కులకు సంబంధించిన ఏ వస్తువైనా ధ్వంసం చేయడం విరుద్ధమని ఇలాంటి దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చారగొండ మండల అధ్యక్షులు చెలమోనికృష్ణ వెంకట్ గౌడ్, కన్నా, చంద్రారెడ్డి, శ్రీను, గోలి రాజు, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత జీవన విధానానికి గీతా ఎంతో ఉపయోగపడుతుంది

- భగవద్గీత మరణ గీత కాదు ఇది జీవన గీత
- గీత చదివి రాత మార్చుకో
- భగవద్గీత మత గ్రంథం కాదు





**హైదరాబాద్ వెలుతురు జూలై 13:**
శ్రీ కృష్ణం వందే జగద్గురుం ఫౌండేషన్,గీతా ఫౌండేషన్ మరియు శ నక్క వెంకటమ్మ, నక్క యాదగిరి స్వామి యాదవ్ ,ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో శ్రీ రామకృష్ణ చంద్రమౌళి,ప్రముఖ కవి, విశ్లేషకులు అధ్యక్షతన జరిగిన శ్రీ మద్భగవద్గీత సంపూర్ణ పారాయణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగవద్గీత ఒక మత గ్రంథం కాదని మానవాళికి జీవనవిధానం చెప్పిన మనోవికాస గ్రంథమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిపూర్వ కేంద్ర మంత్రి వర్యులు శ్రీ సముద్రాల వేణు గోపాలా చారి పాల్గొని పరాయి దేశం మన సంస్కృతి సంప్రదాయాలను కొనియాడుతుంటే మనం మాత్రం మన భారతీయ సంస్కృతిని రోజు రోజుకి ఈనంగా అవుతుందని వారు అన్నారు భారతీయ సంస్కృతిని దశ దిశలో వ్యాపింప చేయాలని అన్నారు భగవద్గీత ప్రతి ఒక్కరు చదవాలి ప్రతి ఇంట్లో ఉండాలని వారు కోరారు ఇటువంటి కార్యక్రమాలకు పిల్లలని తీసుకు వచ్చి వారిలో ఆసక్తి పెంచాలని అన్నారు. సభా సమన్వయ కర్త , గీతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ. పి.బడే సాబ్ మాట్లాడుతూ గీతా పారాయణం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా తలపెట్టామని ప్రతి నెల రెండవ ఆదివారం నాడు ఉంటుందని చెపుతూ , దీనికి ప్రైవేట్ సంస్థల ప్రోత్సాహం తో పాటు ప్రభుత్వ సహాయ సహకారాలు కోరుతున్నామని , అందుకు ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్న వేణుగోపాల చారి గారు చొరవ తీసుకోవాలని సభా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణ గీతా పారాయణం చేసిన గీతాచార్యులు తాడూరు విశ్వేశ్వర్,ఆర్మీ శ్రీనివాస్, జి శ్రీనివాస్ యాదవ్,శ్రీ గంటా మనోహర్ రెడ్డిగారు,ఆర్ద్ర చంద్ర ప్రకాష్ రెడ్డి గారు అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కవి సమ్మేళన నిర్వహణ శ్రీమతి రాధ కుసుమ, కుసుమ ధర్మన్న కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు నిర్వహించారు. నాలుగు గంటల పాటు జరిగిన గీతా పారాయణలో పెద్ద ఎత్తున సభ్యులు పాగొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు హర్షం



**వెల్తారు న్యూస్ అచ్చంపేట /అమ్రాబాద్**
జూన్ 13: రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని బీసీ సంఘం నాయకులు సురేష్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు... ఇప్పటికే విద్య ఉద్యోగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభ రెండు బిల్లులను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే, గతంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కులగణన చేపట్టి, ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా వెనుకబడినటువంటి బీసీలను అభివృద్ధి చెందించాలనే సంకల్పంతో కంకణం కట్టుకొని అనుక్షణం మా బీసీల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి బీసీ సమాజం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వానికి బీసీల పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.

## బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జూలై 13:**
హైద్రాబాద్ లోని మేడిపల్లిలో ఉన్న బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి చెందిన Q న్యూస్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు,ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీసు శాఖ వారు కఠినమైన చర్యలు తీసుకోవాలి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ Q న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్,ఎలిజాల వెంకటేశ్వర్లు,శేరి రవీందర్,సురేందర్,అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరంలో డాక్టర్ హేమ



**మునుగోడు,జూలై 13 (వెలుతురు):**
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుర్రం అంజయ్య కూతురు డాక్టర్ హేమ తన సేవలను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల దీవెనలతో ఈరోజు వైద్య వృత్తిలో ఉన్నానని పలువురికి సేవ చేసే అవకాశం లభించిందన్నారు. నియోజకవర్గంలో కంటి సమస్యతో బాధపడేవారు ఏ ఒక్కరు ఉండకూడదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.ఉచిత వైద్య శిబిరంలో సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరి దీవెనలతో వైద్య వృత్తిలో ముందుకు కొనసాగుతానని పేర్కొన్నారు.

## వానలు పడాలని కక్కిరేణిలో గ్రామంలో వరద పాశం



రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 13
మండలంలోని కక్కిరేణి గ్రామంలో వర్షాలు లేక పత్తి , వరి ఇతర పంటలు వేసుకోలేక, వానలు రాక వ్యవసాయం చేసుకోలేక వరుణ్ దేవుని కోసం ఎదురు చూస్తున్న, క్రమంలో ఈరోజు గ్రామంలోని మహిళలు శివాలయంలోని నంది విగ్రహానికి నీళ్లు పోసి, అనంతరం గంగాదేవి గుడి వద్ద ప్రత్యేకమైన పూజలు,బోనం పెట్టి, తీపి వంటలు చేసి బండమీద వరద పాశం పోసి పిల్లలచే నాకించారు.ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకంతో గంగమ్మ తల్లికి మొక్కులు,చెల్లించారు.అనంతరం మహిళలు చుట్టు కాముడు వేస్తూ వరుణ దేవుడు, గంగమ్మ తల్లి పాటలు పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జక్కుల నరసింహ , మర్రి యాదయ్య,మాంద్ర ముత్యాలు ,కన్నెబోయిన యాదయ్య ,మహిళలు కేతమ్మ ,జయమ్మ , అండాలు,పూలమ్మ , కలమ్మ ,పద్మ, మల్లమ్మ , పారిజాత ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**వెలుతురు న్యూస్ , అచ్చంపేట/ అమ్రాబాద్ జూన్ 13:**



అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధమ్మ సహకారంతో అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ విభాగం ఆధ్వర్యంలో... అమ్రాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తేవాలని నిర్ణయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే ఈ రిజర్వేషన్ అమలుకు సహకరించినందుకు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కి మంత్రివర్గానికి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ,స్థానిక ఓబీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తాం..

**సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..**

**మార్క్సిజం, లెనినిజం ద్వారానే పేదల బతుకులు మార్పు.**





**చౌటుప్పల్ వెలుతురు జూలై 13:**
చౌటుప్పల్ ప్రాంతంలోని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యన్ని నియంత్రించకుంటే పరిశ్రమలను ముట్టడిస్తామని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. ఆదివారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని బి ఆర్ కె కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ మండల 7వ మహాసభ పిల్లి శంకర్, కడవేరి కౌసల్య గార్ల అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం మహాసభను సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ



నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మార్క్సిజం లెనినిజం సిద్ధాంతం పునాదులపైన దోపిడి వ్యవస్థను కూలదోసే చైతన్యవంతమైన కార్మిక కర్షక ప్రజా పోరాటాలతోనే శ్రామిక రాజ్యం స్థాపన నిర్మిస్తామని అప్పుడే అసమానతలు లేని కొత్త సమాజంలో పేదల బతుకులు మారుతాయి అని అభిలాషించారు. కుల,మత,ధన,ప్రాంత ప్రాతిపదికన ప్రజల మధ్య వైరుధ్యాల సృష్టిస్తూ అడ్డదారుల్లో వక్ర పద్ధతుల్లో నేటి రాజకీయ వ్యవస్థ కొనసాగుతుందని ఇలాంటి నీచ రాజకీయాల దేశానికి ప్రజాస్వామానికి పెను ప్రమాదకరమని అన్నారు. రాజకీయాల్లోకి యువత విద్యార్థులు నిస్వార్థంగా సేవలందించేందుకు ముందుకు రావాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమిత్ షా కమ్యూనిజని అంతం చేస్తామని విర్రవీగుతున్నారని కమ్యూనిజానికి అంతం లేదని దోపిడి కొనసాగినంత కాలం కమ్యూనిజం అజరామ రంగ ఉంటుందని అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేయడం సబబు కాదని, బూటకపు ఎన్కౌంటర్ అపాలని అన్నారు. ప్రభుత్వం మావోయిస్టుల భౌతిక కాయాలను కూడా ఇవ్వడానికి కూడా వణుకుతుందంటేనే కమ్యూనిజం బలం ఏందో తెలుస్తుందని అన్నారు. బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ రాజకీయాలలో రోజుకో పార్టీ మారుతూ పూటకో పార్టీ కండువా కప్పుకుంటూ అధికార పదవులకై వెంపర్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు ఏ పార్టీలో ఎందరున్నారో లెక్క తేల్దామా అని సవాల్ విసిరారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజలలో మమేకమవుతూ ప్రజా పోరాటాలను నిర్మించాలని, ప్రజా సంఘాలను విస్తరించాలని పిలుపునిచ్చారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా 2026 డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని అన్నారు.

సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని, స్థానిక పరిశ్రమలో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మల్కాపురం, కైతాపురం, దేవులమ్మ నాగారం, పీపల్ పహాడ్, తంగడపల్లి లక్కారం చౌటుప్ప చెరువులను కృష్ణ జలాలతో నింపాలని, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సర్వీస్ రోడ్డు వెంటనే పూర్తి చేయాలని, మండలానికి బస్ డిపో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై విరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, నాయకులు ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, కొండూరు వెంకటేష్, ఉడుత రామలింగం, దాసరి అంజయ్య, ఎస్ ఏ రెహ్మాన్, దాసరి యాదయ్య, కుంటి పాపయ్య, సింగపంగా బుచ్చయ్య బోయిని యాదయ్య, రొండి నరసింహ, గడ్డం యాదయ్య, దాసరి కృష్ణ, గుండెబోయిన భాస్కర్, దాసరి మనోహర్, బద్దుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న పై దాడిని బీసీలపై జరిగిన దాడిగా ఖండిస్తున్నాం

### జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము



**జమ్మికుంట వెలుతురు జూలై 13:**
ఎమ్మెల్సీ బీసీ ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రోత్బలముతో అగ్రకుల దురంకారంతో ఈ దాడిని ప్రోత్సహించడం జరిగిందని తీన్మార్ మల్లన్న పై కాదు ఇది బీసీసమాజం పైజరిగిన దాడి అని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ తీవ్రంగా మండి పడ్డారు.ఈ రోజు జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో ప్రేస్ మిట్ లో మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీదని బీసీల గురించి మాట్లాడే అర్హత కల్వకుంట్ల కుటుంబానికి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అనే పేరుతో కల్వకుంట్ల కవిత అగ్రకుల దురంకారంతో తెలంగాణలో ఈ బీసీ దుకాణం ప్రారంభమైందని కేసీఆర్ ఆడుతున్న నాటకంలో బీసీలను పావులుగా వాడుకుంటున్నారని నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే మీ తండ్రిగారు మీ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసేసి ఒక బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రకటించమని డిమాండ్ చేయాలని అదేవిధంగా దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి బీసీగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుగా ఒక బీసీ మహిళను ప్రకటించి దమ్ముంటే అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా ఒక దళిత నాయకుని ప్రకటించాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు తెలంగాణ మొత్తం మీద కెసిఆర్ ఒక దుకాణం కేటీఆర్ ఒక దుకాణం హరీష్ రావు ఒక దుకాణం కల్వకుంట్ల కవిత ఒక దుకాణం మీ కుటుంబంలో మీరే నాలుగు దుకాణాలు ఓపెన్ చేసి మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఈ కుట్రలు బీసీలు గమనించి తగిన గుణపాఠం చెప్పాలని తీన్మార్ మల్లన్న పై చేసిన దాడిని కవిత వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే బీసీ సమాజం మీ వెంటాడుతుందని బీసీ కుల సంఘాలు ఏకమై మీకు బుద్ధి చెప్పేరోజు వస్తుందని తెలంగాణలో మీ దుకాణాలు త్వరలో మూతపడే విధంగా బీసీలు ఉద్యమిస్తారని మీ కుటుంబ సభ్యులు బీసీల గురించి ఎస్సీలు గురించి ఎస్టీల గురించి మాట్లాడే హక్కు లేదని వీరస్వామిగౌడ్ అన్నారు బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతుంటే ఓర్వలేని తనంతో దాడులు చేయటం ఏంటని వీరస్వామిగౌడ్ మడ్డిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట గౌరవ అద్యక్షులు జోగు రవికుమార్ గౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## రేగాను పరామర్శించిన టియుడబ్ల్యూజే, ఐజేయు బృందం..



**వెలుతురు కరకగూడెం / భద్రాద్రి కొత్తగూడెం జూలై 13:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ గారు ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో టియుడబ్ల్యూజే ఐ జే యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు రేగా కాంతారావును ఆదివారం నాడు కరకగూడెం వారి స్వగృహంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి నాగేశ్వరరావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్, బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి, ఐజేయు నాయకులు నాగేందర్ లు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం సరికాదు.

**- చెన్నూరు నియోజకవర్గంలో ఒకరూలు, బెల్లంపల్లి నియోజకవర్గంలో మరో రూలా.**

**- అటవీ శాఖ అధికారులపై మండిపడ్డ, బెల్లంపల్లి ఎమ్మెల్యే, గడ్డం వినోద్ వెంకటస్వామి.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**
పోడు భూములను ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న రైతులను ఇబ్బంది పెడుతూ, అటవీ శాఖ అధికారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం మంచిది కాదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, అటవీ శాఖ అధికారులపై మండిపడ్డారు. ఆదివారం బెల్లంపల్లి మండల పాత బెల్లంపల్లి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమానికి హాజరైన ఆయన అటవీశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు, బెల్లంపల్లి నియోజకవర్గంలో పోడు రైతులను ఇబ్బంది పెట్ట వద్దని, చెన్నూర్ నియోజకవర్గంలో ఫారెస్ట్ అధికారులు ఒక రూల్ పెట్టి, బెల్లంపల్లి నియోజకవర్గంలో మరో రూల్ పెట్టడం ఏంటని, అటవీ శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు, ఈ విషయమై సంబంధిత సంబంధిత మంత్రికి, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే అటవీ శాఖ అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని, రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించబోమని అగ్రహం వ్యక్తం చేశారు పోడు భూముల సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని, అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేదేలేదని తీవ్రంగా హెచ్చరించారు. ఇకనుండి అటవీ అధికారులు నేరుగా వెళ్లి రైతుల పంటలను ధ్వంసం చేయవద్దని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటవీ శాఖ అధికారులు సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలాల అమావాస్యను, రాష్ట్ర పండుగగా గుర్తించి, సెలవు దినంగా ప్రకటించాలి.

**- మంత్రి వివేక్ ను కలిసి, విజ్ఞప్తి చేసిన,**
**నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర నాయకులు.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**
పోలాల అమావాస్య పండుగను, రాష్ట్ర పండుగగా గుర్తించి, సెలవు దినంగా ప్రకటించి, పెద్దా ఎత్తున జరుపాలని, నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్మిక బొగ్గు గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి, ఆదివారం మంచిర్యాలలో కలిసి వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నేతకానిలు పోలాల అమావాస్య పండుగను ఎంతో పవిత్రంగా నిర్వహిస్తుంటారని, రాష్ట్ర ప్రభుత్వం పోలాల అమావాస్య పండుగను, సెలవు దినంగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించే కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ఇతర రాష్ట్ర, జిల్లా, నామినేటెడ్ పదవులు నేతకాని మహర్ సమాజానికి కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ప్రకటించలేదని, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, విలైనంత త్వరగా నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేలా చూడాలని, రానున్న మున్సిపల్ , సర్పంచ్,ఎంపిటీసి, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలల్లో అత్యదిక సీట్లు నేతకాని సమాజానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, జిల్లా అధ్యక్షులు గుమాస శ్రీకాంత్, జనగాం తిరుపతి,సోదరి తిరుపతి, జాడి రాజకుమార్, గట్టు శివాలింగు,రావుల తిరుపతి,కుమ్మరి దేవాజీ, దుర్గం బాపు,దాగమ బాపు,మధు,రామయ్య,కామేర తిరుపతి, దాగం రాఘవ, దుర్గం చెంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన బుడ్డ భాగ్యరాజ్



**తూప్రాన్, వెలుతురు జులై,13.**
మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును ఆదివారం ఉదయం కాంగ్రెస్ జిల్లా నాయకులు సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. గత వారం రోజుల క్రితం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం కోకాపేట లోని అతని స్వగృహంలో కలిసి ప్రజా క్షేత్రంలో సేవ చేయడానికి తొందరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూన్నట్లు తెలిపారు.

# బీసీల పైన చిత్తశుద్ధి లేక బీసీలను మోసం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట**
**టిఆర్ఎస్ నాయకులు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 13**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మాయ మాటలు చెబుతూ, మభ్య పెడుతున్నాడు. ఆయనకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీలకు 42 శాతం బిల్లు ఆమోదం తెలిపి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి రాష్ట్రపతి చేత ఆమోదింప చేయాలి.కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం ఆడంబరాలకు పోయి కులగనన పేరుతో బీసీలను మోసం చేసినారు. వాస్తవానికి కేంద్రం 2027 వరకు జనగణన కులగనన దేశవ్యాప్తంగా మేమే చేస్తాం. మేము ఇచ్చింది. మాత్రమే నిజమైన బీసీ రిజర్వేషన్ అని బల్లగుద్ది చెప్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగనన తప్పు అని వాదిస్తుంది. నాడు జయలలిత తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాడు ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి తమిళనాడులో 60 శాతం రిజర్వేషన్స్ ఏర్పాటు చేసుకున్న చరిత్ర ఆమె పార్లమెంటులో బిల్లు ఆమోదం పెట్టి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన చరిత్ర వారిది.నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కెసిఆర్ రాష్ట్రంలో 23 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ను 34 శాతం చేసి గవర్నర్ చేత ఆమోదించి కేంద్రం వరకు పంపితే కోర్టులో కొట్టివేయడం జరిగినది. రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులను ఒప్పించి 23% రిజర్వేషన్తో ముందుకు వెళ్లడం జరిగినది. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మభ్యపెట్టే ఉద్దేశంతో 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ చేత ఆమోదించి కేంద్రం వరకు తీసుకువెళ్తే వారు మీ కులగననే తప్పు అని అంటున్నారు. రానున్న రోజుల్లో కోర్టులు ఇలాంటి అంశాన్ని కొట్టివేయవా పక్కన ఉన్న మహారాష్ట్రలో 50 శాతానికి రిజర్వేషన్స్ మించినాయి. అని కోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తే రిజర్వేషన్స్ అమలు కాక నేటికీ అక్కడ స్థానిక సంస్థ ఎలక్షన్స్ జరగడం లేదు. అక్కడ కంప్లీట్ గా గ్రామీణ పరిపాలన కుంటుపడినది. బీహార్లో ఇదేవిధంగా 50% పైగా రిజర్వేషన్స్ ఏర్పాటు చేసి కేంద్రం వరకు పంపిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టులు మొట్టికాయలు వేసి, వారి యొక్క ఆర్డినెన్స్ను రద్దు చేయడం జరిగినది. ఇన్ని తెలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలను మోసం చేయడానికి మాత్రమే ఆయన సీటును కాపాడుకోవడం కోసం మాత్రమే పోరాటం చేస్తున్నాడు. ఇది కూర్చి పోరాటం కానీ బీసీల కోసం పోరాటం కాదు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ బిల్లు ఆమోదం తెలిపి, రాష్ట్రపతి చేత గెజిట్ విడుదల చేయించాలని, డిమాండ్ చేసినారు. లేదంటే రాను రోజుల్లో మండల వ్యాప్తంగా ఉన్న బీసీల తరఫున ఉద్యమం చేసి గ్రామాల్లో కుంటుపడిపోయిన ప్రజాపాలనను అస్తవ్యస్తమైన, పాలనను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని తెలిపినారు.

# నల్గొండ జిల్లా గోపా ఏకగ్రీవ ఎన్నిక హర్షణీయం

**- గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్**

**నల్లగొండ వెలుతురు జూలై 13:**



ఆదివారం ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా, నల్లగొండ పట్టణంలోని గౌడ హాస్టల్ లో గౌడ్ అఫిషియల్ %ఁ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) మొదటి సర్వ సభ్య సమావేశం నకిరెకంటి శీనయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా, గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ, గోపా అనే సంస్థ గౌడ జాతికి ఒక నెట్వర్క్ కనెక్టర్ గా జాతి ఐక్యత అభివృద్ధి కోసం పనిచేస్తున్న గొప్ప సంస్థ అని కొనియాడుతూ జాతి మొత్తాన్ని ఒకే గొడుగు కిందకి తీసుకుని వస్తుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బీద మధ్య తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఎవరైనా విద్యకు దూరం కావాల్సిన పరిస్థితులు ఒకవేళ ఎదురైతే గోపా అలాంటి వారిని అక్కున చేర్చుకుని ఆదరిస్తూ వారు ఎంత వరకు చదువుకుంటే అంతవరకు వారి చదువుకునే బాధ్యతలు తీసుకుంటూ, అన్ని విధాలుగా అన్ని రంగాల్లో పనిచేస్తున్న వారికి కావలసిన సూచనలు సలహాలు అందిస్తూ జాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచుతూ, అభివృద్ధి పథంలో తీసుకుని పోయే సాధనం గా కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెక్కల్ల మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లు ఇంతకు ముందు మన తల్లిదండ్రులు చదువు లేని వారు కాబట్టి మన పేరు చివర గౌడ్ అని నామకరణం చేయక పోవుట వలన తరచు కలుసుకొనే మన జాతి వారిని మనం ఒకరికొకరం గుర్తించలేక పోతున్నాము కాబట్టి మనం ఎప్పుడు ఏ స్థితిలో పేరు తెలియచేయాల్చి వచ్చినా గౌడ్ అని సంబోధిస్తూ తెలియ చేయాలని, ఇక నుంచైనా మన పిల్లలకు పేరు చివర గౌడ్ అని నామకరణం చేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడులు అత్రి మహర్షి కుమారుడైన కౌండిన్య మహర్షి సంతానం కాబట్టి గౌడులు బ్రహ్మణ వంశానికి చెందినవారు కాబట్టి దయ, పరోపకారం వంటి గొప్ప లక్షణాలు కలిగి ఉంటూ, సమాజ క్షేమాన్ని కోరుకుంటు ఉండే గొప్ప జాతి మన గౌడ జాతీ అని, గౌడ్ ల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ , రాబోయే కాలంలో బీసీ లదే రాజ్యాధికారం కాబోతున్నది కాబట్టి మనం రాజ్యాధికారం చేపట్టాలంటే ఒక్కటే మార్గం ఐఖ్యత, కాబట్టి మన జాతిని ఏకం చేసే ఏకైక సంస్థ రామసేతు లాంటి సేతువే ఈ గోపా అని గోపా గొప్పతనాన్ని రామ సేతు తో పోల్చుతూ వివరించారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూడెపూరి సాయి వేణు గౌడ్ మాట్లాడుతూ, గోపా యొక్క సాంకేతిక కార్యక్రమాలన్ని నిర్వహిస్తూ గోపా సభ్యులకు సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ తద్వారా గోపా సభ్యుల అభివృద్ధి కోసం క్రృషి చేస్తూన్నామని వివరించారు. విశ్రాంత ఉద్యోగుల నాయకులు నకిరెకంటి కాశయ్య గౌడ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో లెక్క లేనటువంటి ఎన్నో గౌడ సంఘాలు ఉన్నప్పటికీ ఏవి కూడా గోపా కు సాటి రావని, గోపా మాత్రమే గౌడ జాతికి చాలా అవసరమైన రాజకీయేతర సంస్థ అని కొనియాడుతూ గోపా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామన్నపేట గవర్నమెంట్ కళాశాల లెక్చరర్ క్రిష్ణ కౌండిన్య గౌడ్ మాట్లాడుతూ మన పూర్వీకులు ఎంతో మంది వివిధ పార్టీల లో పని చేసి అన్ని కులాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు, కానీ ఎవరూ కూడా వారి సేవలను గుర్తించలేక పోతున్నారు. అందులో ముఖ్యులు బొమ్మగాని ధర్మభిక్షం గారు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చక్రవర్తి గారు లాంటి ఎందరో మహానుభావులు అన్ని కులాలు, వర్గాల వారి కోసం సేవ చేసి త్యాగం చేసిన మహానుభావులకు జన్మనిచ్చిన జాతి మన గౌడ జాతి అని జాతి గోప్పతనాన్ని వివరించారు.
ఆ తర్వాత రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా గోపా కమిటీ కోసం ఎలక్షన్స్ నిర్వహించడం జరిగినది, ఈ ఎన్నికల్లో అందరు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. ఈరోజు ఎన్నిక కాబడిన కమిటీ



సభ్యులు వివరాలు...
అధ్యక్షులు: దంతూరి సైదులు గౌడ్ ,
ప్రధాన కార్యదర్శి: నేలపట్ల శ్రీధర్ గౌడ్ ,
కోశాధికారి: పొలగాని వెంకటేశ్వర్లు గౌడ్,
ఉపాధ్యక్షులు: ఐతగోని లాల్ బహదూర్ గౌడ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, కంచర్ల నరేష్ కుమార్ గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, జేరిపోతుల శంకర్ గౌడ్, దూసరి కిరణ్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు గా: సురిగి వెంకటేశ్వర్లు గౌడ్, రంగు ముత్యం రాజు గౌడ్, పోగుల నాగేష్ గౌడ్, బూర సైదులు గౌడ్ , సమ్మెట తిరుమలేష్ గౌడ్, కార్యనిర్వాహ కమిటీ సభ్యులు గా: తండు స్వామి గౌడ్, భాస్కర్ గౌడ్, పెద్ది రమేష్ గౌడ్, నకిరెకంటి లాలయ్య గౌడ్, మల్లికార్జున్ గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్ , మల్లికార్జున్ గౌడ్, బూర నర్సయ్య గౌడ్, ప్రధాన సలహదారులుగా: నకిరెకంటి కాశయ్య గౌడ్, డాక్టర్ తండు క్రృష్ణ కౌండిన్య గౌడ్, పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు

## రైతుల భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- పంటలను నాశనం చేస్తూ దాడులు చేస్తున్న అటవీశాఖ అధికారులు.**

**- పట్టించుకోని ఎంఎల్ఏ వినోద్.**

**- చూస్తూ ఊరుకోమని హెచ్చరించిన బిజెపి నేత కొయ్యల ఏమాజి.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతులపై అటవీశాఖ అధికారుల దాడులు పెరిగాయని,గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా రైతుల భూముల పై, అటవీ శాఖ అధికారులను ఉసిగొలుపుతూ, ప్రభుత్వం భూములను లాక్కుంటున్నదని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి మండిపడ్డారు. ఆదివారం నెన్నెల మండలంలోని ఖర్జీ, జంగాలపేట, దమ్మిరెడ్డిపేట, కొత్తగూడ గ్రామాల్లో పర్యటించి, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద రైతుల భూములను లక్ష్యంగా చేసుకొని ఆక్రమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే గడ్డం వినోద్, రైతుల గోడు పట్టించుకోవడం లేదని, ఆయన హైదరాబాద్ లో ఏసి లకే పరిమితం అయ్యాడని తీవ్రంగా విమర్శించారు. రైతులు గత అరవై ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు దాడులు చేస్తూ, పంటలను ధ్వంసం చేస్తూ, కరెంటు మోటార్లను, పైపులను, తీసుకెళ్తుండడం దేనికి సంకేతమని అన్నారు. రైతులపై దాడులు చేసి నట్లు మరోసారి సంఘటనలు పునరావృతం అయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఇటీవల నిర్వహించిన సమావేశంలో అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించినా, వారి బుద్ధి మారలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మండల అధ్యక్షులు శేఖర్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్, రైతులు మొండయ్య గౌడ్, సతీష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరవైఐదు ఏండ్లకు కలిసిండ్రు అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 13 :**
సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రాజయ్య జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన ఏ,బి,సి సెక్షన్ల విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. కాలానుగుణంగా తమకు దూరమైన కొందరు టీచర్లని, స్టూడెంట్స్ లను గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లని ప్రత్యేకంగా కొనియాడుతూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీచర్లు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం తమకు విద్యార్థులు నేర్పిన స్టూడెంట్స్ తమని కార్యక్రమానికి హాజరయ్యేలా చేయడం అభినందనీయమన్నారు. స్టూడెంట్స్ జీవితంలో చక్కటి అభివృద్ధి సాధించి ఉన్నత స్థానంలో స్థిర పడ్డప్పుడే తాము గర్వంగా ఫీల్ అవుతామన్నారు.అనంతరం స్టూడెంట్స్ అంతా కలిసి టీచర్లని శాలువా,మెమొంటోళ్ళతో సత్కరించారు.కార్యక్రమ వ్యాఖ్యాతలుగా కోడం శ్రీనివాస్,గోస్కే శ్రీనివాస్ లు వ్యవహరించారు. 1999-2000 బ్యాచ్ స్టూడెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి.

**- బంగారం మైసమ్మ ఆలయ బోనాల పండుగలో పాల్గొన్న, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**
బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఉండాలని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం బెల్లంపల్లి మండల, కన్నాల గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బంగారు మైసమ్మ ఆషాఢ మాస బోనాల పండుగలో, భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని పాల్గొనడంతో, ఆలయ ప్రాంగణమంతా, ఆధ్యాత్మికతో సందడిగా మారింది, అనంతరం బంగారు మైసమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకుని ప్రజల కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రావి ఆకుపై కోట శ్రీనివాస రావు చిత్ర పత్ర నివాళి

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 13 :**



వైవిద్య భరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు మరణం చాలా బాధాకరం సుమారుగా నాలుగు దశాబ్దాల పాటు సినీ ,నాటక, రంగాలకు ఆయన చేసిన కళా సేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం, విలన్ గా, క్యారెక్టర్ గా ,ఆర్టిస్ట్ గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి, ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రావియాకుపై వేసిన చిత్రంతో శ్రద్ధాంజలి ఘటిస్తూ చిత్రపత్ర నివాళి.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది



- అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తాం...
- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట
- ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మహిళా సాధికారత కోసం ఎంత దూరమైనా వెళ్తాం, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న మహిళలకు సహాయం చేస్తాం

అదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం తీసుకునే ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపడుతాం

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీస్ పెట్టి మహిళలు వ్యాపారాలు చేసుకునే కార్యక్రమాలు చేపడతాం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా






కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధి, 1 కోటి రూపాయల సింగరేణి నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి నూతన మెనూ ఖచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల నియామకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ దండేపల్లి మండలం అందుగులపేట (వెల్గనూర్) గ్రామంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 90 శాతం బ్యాంకు రుణం, 10 శాతం గ్రామ సంఘాల వాటాతో రోజుకు సుమారు 4 వేల 500 నుండి 5 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి జరిగి సంవత్సరానికి దాదాపు 51 లక్షల రూపాయల రాబడి వస్తుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో 1 కోటి 63 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో 2/200 కి.మీ. నుండి 3/100 కి. మీ. కొరకు 900



మీటర్ల మేర సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 80 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 48 లక్షల రూపాయలతో 4 అంగన్వాడి భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 1 కోటి రూపాయలతో ఎస్.సి.ఎస్.డి.ఎఫ్. క్రింద సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం చిన్న గోపాల్ పూర్, ర్యాలీ గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్.టి.ఎస్.డి.ఎఫ్., ఎస్.సి.ఎస్.డి.ఎఫ్ నిధులతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేంపల్లి, పోచంపహాడ్ శివారులలో 212 ఎకరాల భూమి విస్తీర్ణంలో 30 కోట్ల రపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఐ. టి./ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా ఆర్థిక అభివృద్ధి కోసం సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్. టి. సి. బస్సులు నడిపించేందుకు 600 బస్సుల ప్రతిపాదనలో 150 బస్సులను ఇవ్వడం జరిగిందని, త్వరలో 450 బస్సులను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ, పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి భవనాల ఏర్పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 70 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. 29 లక్షల పంప్ సెట్లను 17 వేల కట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా డబ్బులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి మొదలు పెడతామని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా 6 లక్షల 70 వేల ఎకరాలకు సోలార్ పంపుసెట్లను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, ప్రారంభించిన అతి తక్కువ కాలంలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు హాజీపూర్ మండలం వేంపల్లి లో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయబడి పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.

జిల్లాలోని 863 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 80 కోట్ల రూపాయల చెక్కులు అందజేశారు. 8 మంది ప్రమాద బీమా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. రుణ బీమా సంబంధించి 73 లక్షల 37 వేల రూపాయలను 83 మంది సభ్యులకు అందజేశారు. వడ్డీ లేని రుణాలు 8 వేల 750 మందికి 17 కోట్ల 78 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

అనంతరం హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులో 212 ఎకరాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా రాబోయే రోజులలో 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని, పెద్ద మొత్తంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. అటవీ శాఖ సంబంధించిన నూతన వాహనాలను ప్రారంభించి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం

- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**

దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన పొందడం ద్వారా సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవ, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దివ్యాంగులు ఉపాధి, పునరావాస పథకం అమలు చేస్తుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా 50 వేల రూపాయలు, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు 25 యూనిట్ల ద్వారా 50 వేల రూపాయలతో పాటు బ్యాంకు లింకేజి లోన్ 1 లక్ష రూపాయలు, 2లక్షల రూపాయలు, 3 లక్షల రూపాయల రుణాలు మొత్తం 28 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతుందని, అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్ లైన్ లో www.tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు కనీస దివ్యంగత్వం 40 శాతం పైన ఉండాలని, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు లోబడి ఉండాలని, ఆదాయ పరిమితి 1 లక్ష 50 వేల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షల రూపాయలు పట్టణ ప్రాంతాలలో ఉండాలని, గత 5 సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలని, కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుంటారని, సాంకేతిక పరిపక్వత కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ దృవీకరణ పత్రం, నివాస దృవీకరణ పత్రం, వయస్సు నిర్ధారణ పత్రం, కుల దృవీకరణ పత్రం, విద్యార్హతలు, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత పరచవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13**

జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కొరకు అర్హులైన ట్రాన్స్ జెండర్ ల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్, ఫొటో, వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి, అర్హత గల ట్రాన్స్ జెండర్లు www.wdsc.telangana.gov.in వెబ్ సైట్లో ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 040- 24559050 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## భక్తి ప్రపత్తులతో బోనాల ఊరేగింపు

**జహీరాబాద్ వెలుతురు జూలై 13:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఆషాడ మాస శుభ సందర్భంగా గ్రామంలో స్థానిక భక్తులు బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఆదివారం గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో బోనాల ఊరేగింపులో పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గ్రామంలోని ప్రధాన నిధుల గుండా బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీ భవాని మాత ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షణ చేసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భవానిమాతను దర్శించుకున్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో నిర్వహించె బోనాల ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.





## ఆషాఢమాసం బోనాలలో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు..



**జహీరాబాద్ వెలుతురు జూలై 13:**

ఆషాఢమాసం బోనాల సందర్భంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వివిధ ఆలయలలో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు. కార్యక్రమలో వారితోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ తాంజమ్, సినియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, విజిలిన్స్ మెంబెర్ రామకృష్ణ, ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, వెంకట్, శివ ముదిరాజ్, నరేష్ రెడ్డి,మహమ్మద్ అలీ, జఫ్ఫార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో ఘనంగా ఆశాఢ మాస బోనాల ఉత్సవాలు

- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి...
- మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్..





**జహీరాబాద్ వెలుతురు జూలై 13 :**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గడి విధి లో ఆదివారం జరిగిన ఆశాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్విర్ లతో కలిసి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్, మహిపాల్ రెడ్డి, అఖతర్ గోరి, రంగా అరుణ్, కాశీనాథ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, అశ్విన్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, అక్బర్, జావిద్, హఫీజ్, జుబేర్, రాజు నాయక్, మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కిరణ్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, నథానెయల్, అక్షయ్ జాదే, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా యాదవ్, పాండు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.